GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : ఆదివారం- అక్టోబర్ 27-2024 పేజీలు : 4



## అధైర్య పడొద్దు.. అండగా ఉంటా

- కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన రేవంత్ రెడ్డి

**టి మీడియా, అక్టోబర్ 26,కోస్గి(మద్దూరు) :** కాంగ్రెస్ కార్యకర్త అకాల మృతి చెందడం బాధాకరమని, అధైర్య పడొద్దని, అండగా ఉంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్త కల్లపు సతీష్ దశదినకర్మ కార్యక్రమానికి హాజరై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.సతీష్ చిత్రపటానికి ముఖ్యమంత్రి ఘన నివాళు లర్పించారు. కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని సీఎం తెలిపారు. అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి నేరుగా హెలికాప్టర్ లో మద్దూరుకు 12 గంటలకు చేరుకున్నారు. అక్కడి నుండి సీఎం కాన్వాయ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సతీష్ ఇంటికి చేరుకొని పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు.
అనంతరం అక్కడి నుండి హెలికాప్టర్ లో సీఎం కొడంగల్ కు బయలుదేరారు. మద్దూరులో సీఎం పర్యటన సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఎం వెంట మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్, మాజీ జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, సొసైటీ చైర్మన్ నర్సింలు, కోస్గి మార్కెట్ చైర్మన్ బీములు, వైస్ చైర్మన్ గిరి ప్రసాద్ రెడ్డి, కోస్గి మండల అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డితో పాటు, మల్లికార్జున, తిరుపతిరెడ్డి, సంజీవ్, మహేందర్ రెడ్డి, రవికుమార్, తదితరులున్నారు.

# వడ్లకు 500 బోనస్

- ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ దగ్గర 7వేల కోట్ల అప్పు
- కేంద్ర సంస్థల దగ్గర 30వేల కోట్లు రుణాలు
- రేవంత్ కేబినెట్ నిర్ణయాలు ఇవే



**టీ మీడియా, అక్టోబర్ 26, హైదరాబాద్ :** రాష్ట్ర సచివాలయంలో జరిగిన తెలంగాణ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. మరో రెండు నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవునున్న నేపథ్యంలోకేబినెట్ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఎన్నికల హామీలు సహా మేనిఫెస్టోపై కేబినెట్ చర్చించింది. ఇప్పటి వరకు వేసిన కేబినెట్ సబ్ కమిటీలు, వాటి నివేదికలపై మంత్రివర్గంలో చర్చ జరిగింది.ములుగు జిల్లాలో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీకి ఎకరానికి రూ.250 చొప్పున భూమికేటాయింపులకు రేవంత్ కేబినెట్ ఆమోదం తెలిపింది. మద్నూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసేందుకు మంత్రి మండలి అంగీకరించింది. రేరాలో 54 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీకి ఆదేశాలు ఇస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది.అలాగే, హన్మకొండ , వరంగల్ జిల్లాల పరిధి పెంపునకు ఆమోదం తెలిపింది. ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు గ్రీనిసిగ్నల్ ఇచ్చింది. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన రిపోర్ట్‌పై చర్చించిన కేబినెట్ కొన్ని నిర్ణయాలు తీసుకుంది. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది.రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ దగ్గర 7వేల పై చిలుకు కోట్ల అప్పు కోసం కేబినెట్ అనుమతిపై చర్చించారు. 30వేల కోట్లు కేంద్ర సంస్థల దగ్గర రుణాలు తీసుకోవడం కోసం .రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని రోడ్లు తనఖా పెట్టడానికై కేబినెట్‌లో చర్చ జరిగింది. ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయింపుపై చర్చ జరిగింది.



## తాగు నీటి సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ

-వెల్లడించిన మంత్రి సీతక్క

-మిషన్ భగీరథపై అధికారులతో సమీక్ష

**టి మీడియా, అక్టోబర్ 26,హైదరాబాద్ :** తాగునీటి సమస్యల ఫిర్యాదుల కోసం త్వరలో టోల్ ఫ్రీ నంబర్ ను అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు మంత్రి సీతక్క చెప్పారు. మిషన్ భగీరథ కార్యాలయంలో అధికారులతో మంత్రి రివ్యూ నిర్వహించారు. ఎక్కడా తాగు నీటి సరఫరాలో సమస్య రానీయ కూడదని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. శుద్ధి చేసిన నీరే సరఫరా అయ్యేలా చూడాలన్నారు. రిజర్వాయర్లలో సరిపోయినంత నీటి నిలువలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.స్థానికంగా ఉన్న నీటి వనరులపై మీద దృష్టి సారించాలని ప్రతి ఐదారు నియోజకవర్గాలను ఒక యూనిట్ గా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. చాలా గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నా ప్రజలు బోర్లు వేయించాలని, ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారని తెలిపారు. వేల కోట్లు ఖర్చుపెట్టిన తర్వాత కూడా బోర్ల మీద, ఆర్వో ప్లాంట్ల మీద ప్రజలు ఆధారపడుతున్నారని ఆ విధానం పోయేలా మిషన్ భగీరథ సిబ్బంది పని చేయాలన్నారు.ప్రతి ఇంటికి నల్లా నీరు అందేలా చర్యలు చేపట్టడంతో పాటు మిషన్ భగీరథ ట్యాంకులను తరచు శుభ్ర పరచాలని ఆదేశించారు. పైప్ లైన్ల లీకేజీ ని అరికట్టాలన్నారు. తాగునీటి సరఫరా పై అన్ని గ్రామాల నుంచి నెలవారీగా నివేదికలు తెప్పించాలని సూచించారు. నీటి సరఫరాలో సమస్య తలెత్తుతున్న ఉట్నూర్ వంటి ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని డిప్యూటీ చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏ చిన్న సమస్య తలెత్తినా పై అధికారులకు సమాచారం ఇవ్వాలని ఏ నెలలో ఏ పని చేయాలో క్యాలెండర్ ను రూపొందించుకోవాలని దిశానిర్దేశం చేశారు.ప్రతి ఏఈ చేతిలో యాక్షన్ ప్లాన్ ఉండాలని, ఆయా గ్రామాల్లో ఏదన్నా సమస్యతో మిషన్ భగీరథ నీళ్లు రాక పోతే ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేసుకోవాలన్నారు. మనిషికి నీరు అత్యంత కీలకం అని అందువల్ల కోట్ల మంది ప్రాణాలు మిషన్ భగీరథ సిబ్బంది చేతిలో ఉన్నాయన్నారు. ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గత సమ్మర్ లో నీటి ఎద్దడి వున్నా ఎలాంటి సమస్య లేకుండా తాగునీటిని అందించామని, 13,456 మంచినీటి సహాయకులకు శిక్షణ ఇచ్చామన్నారు.

# ఒడుదుడుకుల్లో పత్తి సాగు

- నవ్యాంధ్ర ఉనికిలోకొచ్చాక ఈ ఏడాదే కనిష్టం
- నార్మల్ కంటే 4.50 లక్షల ఎకరాల తగ్గుదల
- విపత్తులు, ఖర్చుల పెరుగుదల,
- కల్తీ సీడ్, పెస్టిసైడ్స్, ధరల పతనాలే కారణం



**టి మీడియా, అక్టోబర్ 26, వ్యవసాయబ్యూరో:** రాష్ట్రంలో పత్తి సాగు తీవ్ర ఒడుదుడుకులకు గురవుతోంది. కొన్నేళ్ల కింద ఆహార పంటలతో సహా ఏ పంట వేసినా వేయకపోయినా పత్తిని కచ్చితంగా సాధారణ విస్తీర్ణానికి తగ్గకుండా రైతులు వేసేవారు. పలు మార్లు నార్మల్ కంటే ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసిన సందర్భాలున్నాయి. తొలకరి వాన పడితే చాలు పత్తి విత్తనాలు విత్తేవారు. ఖరీఫ్‌లో సాగు విస్తీర్ణ పరంగా చూస్తే వరి, వేరుశనగ తర్వాతి స్థానం పత్తిదే. కొన్నేళ్ల నుంచి వేరుశనగను అధిగమించి రెండవ స్థానంలోకొచ్చింది కూడా. సంప్రదాయంగా పత్తి పండించే ప్రాంతాలే కాకుండా కొత్త చోట్లకు సాగు విస్తరించింది. రాయలసీమలో నూనెగింజల స్థానంలో పత్తిని సాగు చేస్తున్నారు. వాణిజ్య పంటల్లో ప్రధానమైనదిగా, తెల్లబంగారంగా రైతులు పిలుచుకునే ఈ పంట రెండేళ్ల నుంచి బాగా తగ్గుతోంది. విభజన అనంతర నవ్యాంధ్రలో ఈ ఖరీఫ్‌లోనే కనిష్టంగా పత్తి సాగైంది. పదకొండు సీజన్లలోకెల్ల ఇప్పుడే అత్యల్పం. 2014-15లో అత్యధికంగా 20.52 లక్షల ఎకరాల్లో సాగు కాగా ఈ సంవత్సరం (2024-25) 9.97 లక్షల ఎకరాల్లో వేశారు. సాధారణ సాగు విస్తీర్ణం 14.47 లక్షల ఎకరాలు. నాలుగున్నర లక్షల ఎకరాల్లో సాగు తగ్గింది. నిరుడు సాగు 10.15 లక్షల ఎకరాలు. వర్షాభావం, భారీ వర్షాలు, వరదల వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులు, సాగు ఖర్చులు అంతకంతకూ పెరుగుతుండటం, కల్తీ విత్తనాలు, పురుగు మందులు, నిషేధిత బిటి-3 విత్తనాల బెడద, పంట మార్కెట్‌కొచ్చే సమయంలో గిట్టుబాటు ధర రాకపోవడంతో పాటు ధరల్లో భారీగా ఎగుడుదిగుళ్లు, కౌలు సేద్యం పెరగడం.. ఇవన్నీ పత్తి సాగును కదుపుతున్నాయి. కొంత కాలంగా పత్తి వైపు పరుగులు తీసిన రైతాంగం ఇప్పుడు నిలబడి ఆలోచిస్తున్నారు.

**అంతటా తక్కువే**

ఈ ఖరీఫ్‌లో అన్ని జిల్లాల్లోనూ సాధారణ సాగు కంటే పత్తి తక్కువగానే సాగైంది. కరువు పరిస్థితుల వలన గత సంవత్సరం పత్తి తగ్గింది. అంతకంటే కూడా ఈ ఏడాది తగ్గింది. రాష్ట్రంలో అత్యధికం గా పత్తి పండించే కర్నూలులో రెండేళ్ల నుంచి సాగు తగ్గుతోంది. నంద్యాలలో నిరుటి కంటే తగ్గింది. అనంతపురం, ప్రకాశం, కడపలోనూ అదే పరిస్థితి. పల్నాడులో రెండేళ్ల నుంచి తగ్గుతోంది. నార్మల్ కంటే తక్కువే అయినా, నిరుటి కంటే స్వల్పంగా పెరిగింది. గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల్లో నార్మల్ కంటే తక్కువ సాగు కాగా, గతేడాది కంటే స్వల్పంగా సాగు పెరిగింది.

**దిగుబడి దిగతుడుపు**

పత్తి దిగుబడి (ఈల్డ్)పై విత్తన కంపెనీలు ఊదరకొడుతున్నంత సీన్ వాస్తవంలో లేదు. ఎకరానికి 20 క్వింటాళ్ల పత్తి (కాయలు) దిగుబడి వస్తుందని నమ్మబలికి విత్తనాలు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నాయి కంపెనీలు. దిగుబడి పెరిగితే తమ విత్తనాల గొప్పతనంగా, తగ్గితే వాతావరణం మీద, రైతుల మీద నెపం వేస్తున్నాయి. దశాబ్దంలోకెల్ల 2021-22లో అత్యల్ప దిగుబడి వచ్చింది. ఆ ఏడాది సగటున ఎకరాకు 2.30 క్వింటాళ్ల పత్తి (కాయల)

మిగతా 3 లో



## కార్యకర్తలకు అండగా ఉంటాం

ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటాం

పార్టీ సభ్యత్వ నమోదు లో చంద్రబాబు

4లో

## పాలిక్యాబ్ నకిలి కరెంట్ వైర్లు పట్టి వేత

- హైదరాబాద్ మీర్ చౌక్ ఘటన

**టీ మీడియా,అక్టోబర్ 26,హైదరాబాద్ క్రైమ్**

: నగరం లోని మీర్ చౌక్ పోలీస్ స్టేషన్ పరిధి లో ప్రముఖ ఎలక్ట్రికల్ వస్తువు ల తయారీ కంపెనీ పాలిక్యాబ్ ఇండియా లిమిటెడ్ పేరుతో తయారు చేసిన నకిలీ కరెంట్ వైర్లు,విద్యుత్ ఉపకరణాలు పోలీస్ లు పట్టు కొన్నరు.ఎస్ ఐ పి అరుణ్ తెలిపిన వివరాలు ప్రకారం రాజ్ పురోహిత్ మహీంధర్ సింగ్ అనే అతను ఎం ఎస్ /పాలి క్యాబ్ ఇండియా లిమిటెడ్ లేబుల్ వేసి నకిలీ కరెంట్ ఉపకరణాలు తయారు చేసి కొంతకాలం గ






విక్రయం చేస్తున్నారు.ఈ మేరకు స్పీడ్ అండ్ సర్ఫ్ సెక్యూర్టీ నెట్వర్క్ ప్రవైట్ లిమిటెడ్ ప్రతినిధి జీ భరత్ కుమార్ పిర్యాదు

## పోస్టాఫీస్‌లో డిపాజిట్లు గల్లంతు

- రూ. కోటి రూపాయలు స్వాహా
- చేతివాటం ప్రదర్శించిన ఉద్యోగిని

**టి మీడియా, అక్టోబర్ 26, రామగిరి:**



కాయా కష్టం చేసుకొని పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ల రూపంలో దాచుకున్న కోటి రూపాయలకు పైగా నగదును కాజేసి ఖాతాదారులకు నకిలీ పత్రాలు అందజేసిన సంఘటన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట పోస్ట్ ఆఫీస్ లో చోటుచేసుకుంది. నకిలీ పత్రాల వల్ల పోస్టాఫీస్‌లో డిపాజిట్లు గల్లంతు కావడం చర్చనీయాంశంగా మారింది. బాధితుల ఫిర్యాదుతో స్పందించిన పోస్టల్ అధికారులు శనివారం విచారణ మొదలుపెట్టారు. ప్రజల నుంచి లక్షలాది రూపాయలు డిపాజిట్లు చేయించుకున్న పోస్టు మాస్టర్ హేమ సదరు డబ్బులు స్వాహా చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.డిపాజిటర్లకు నకిలీ పాస్ పుస్తకాలు, రశీదులు ఇచ్చారు. మోసపోయిన వారిలో దాదాపు 30నుంచి 50 మంది బాధితులు ఉన్నట్లు సమాచారం. ఈ విషయం వెలుగులోకి రావడంతో బాధితులంతా పోస్టల్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అధికారులు బేగంపేట పోస్టాఫీస్‌కు చేరుకొని విచారణ చేపట్టారు. ప్రస్తుతం 50లక్షల వరకు సదరు ఉద్యోగి మోసాలకు పాల్పడినట్లు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తెలుస్తోంది.గుండ శ్రీను అనే బాధితుడు 2017లో తన కూతురు శ్రీవర్ష పేరుతో పీఎం జీవన్ సమృద్ధి యోజన కింద చెల్లించగా, ప్రస్తుతం 13లక్షల 83వేలు జమ కావలసి ఉండగా, మొత్తం జమ కాలేదని వాపోయారు. అలాగే కైలాస పద్మ అనే మహిళ కట్టిన డబ్బుల ప్రకారం రూ. 12లక్షల రూపాయలకు నకిలీ పాస్ పుస్తకం, నకిలీ రశీదులు ఇచ్చినట్లు వాపోయింది. బాధితులందరూ పోస్ట్ ఆఫీస్ నందు ఆందోళన తెలియజేశారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని పోస్టల్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

# శిశువుల విక్రయ కలకలం

- విచారణ చేస్తున్నా:సీఐ

**టి మీడియా, అక్టోబర్ 26,పల్నాడు**

: పల్నాడు జిల్లా నరసరావుపేటలో తొమ్మిది నెలల క్రితం ఓ బాలికను విక్రయించిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానిక నిమ్మతోటకు చెందిన ఓ మహిళకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు సంతానం. మూడో సంతానమైన కుమార్తెకు పోలియో సోకింది. ఆమె నాలుగోసారి గర్భిణిగా ఉన్న సమయంలో ఆ బాలికను పోషించలేక ఆసుపత్రి ఆయా సాయంతో విజయవాడకు చెందిన ఓ ఆటో చోదకుడికి విక్రయించింది. ఇందుకు గాను తల్లికి రూ.లక్ష, ఆయాకు కమీషనుగా రూ.20 వేలు వంతున అతను చెల్లించాడని సమాచారం. ఈ వ్యవహారంపై ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆకాశ రామన్న పేరుతో జిల్లా కలెక్టర్ కు ఉత్తరం రాసి పంపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులను దర్యాప్తునకు ఆదేశించారు. దీని ఆధారంగా మహిళా పోలీసు స్టేషన్ సీఐ సుభాషిణి రంగంలోకి దిగి శుక్రవారం విచారణ చేపట్టారు.

**కొన్నేళ్లుగా శిశువుల విక్రయాలు?**

నరసరావుపేట నిమ్మతోట ప్రాంతానికి చెందిన ముగ్గురు మహిళలు కొన్నేళ్లుగా శిశువులను విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని ఆమె తెలిపారు. ఇందులో ఓ మహిళ చౌక దుకాణ నిర్వాహకురాలు కావడం గమనార్హం. బాలిక విక్రయంలో వీరి పాత్రపై పోలీసులు మరింతగా కూపీ లాగుతున్నారు. వినుకొండకు చెందిన మహిళ నుంచి కూడా కొన్నేళ్ల క్రితం ఇలాగే కొన్న బాలుడిని ఆసుపత్రి నర్సు ఒకరు పెంచుకుంటున్నట్లు వినికిడి. దీనిపై తాము ఎటువంటి కేసు నమోదు చేయలేదని, ప్రాథమిక సమాచారం మేరకు విచారణ చేస్తున్నామని సీఐ సుభాషిణి వివరించారు.



**బాపట్ల జిల్లాలో**

%ఇటీవలే బాపట్ల జిల్లాలో ఇలాంటి ఘటన వెలుగు చూసింది. బాపట్లకు చెందిన వెంకటేశ్వరమ్మ మూడు నెలల క్రితం మగబిడ్డకు జన్మనిచ్చింది. తనకు శిశువు కావాలని మూడు వారాల క్రితం నెల్లూరు జిల్లా కావలికి చెందిన నాగమణి ఆమెను సంప్రదించింది. అందుకు లక్ష రూపాయలు ఇస్తానని బేరసారాలు జరిపింది. దీనికి సరేనన్న వెంకటేశ్వరమ్మ తన బిడ్డను నాగమణికి అప్పగించింది. ఇందులో భాగంగా వెంకటేశ్వరమ్మకు నాగమణి రూ.80 వేలు చెల్లించింది. మిగతా రూ.20 వేలు తర్వాత ఇస్తానని చెప్పింది. ఆ తర్వాత ఆమె మిగతా నగదు ఇవ్వమని అడిగితే నాగమణి సమాధానం ఇవ్వలేదు. దీంతో మోసపోయానని గ్రహించిన వెంకటేశ్వరమ్మ బాపట్ల పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా కన్నతల్లే శిశువును విక్రయించినట్లు వెలుగులోకి వచ్చింది. కావలి నుంచి ఆ మగబిడ్డను రక్షించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడి నుంచి ఆ శిశువును ఐసీడీఎస్ అధికారుల సమక్షంలో బాలసదనానికి తరలించారు. ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బాపట్ల సీఐ మహమ్మద్ జానీ తెలిపారు. శిశువిక్రయాలు చట్టరీత్యా నేరమని చెప్పారు. ఇటువంటి వాటిపై తమకు సమాచారం అందించాలని సీఐ పేర్కొన్నారు.



## మినీ మేడారం

## జాతర తేదీలు ఖరారు

**టీ మీడియా, అక్టోబర్ 26,హైదరాబాద్ బ్యూరో**

:వనదేవతలు మేడారం సమ్మక్క సారక్క దేవతల మినీ జాతరకు తేదీలు ఖరారయ్యాయి. ఫిబ్రవరి 12వ తేదీ నుండి 15వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరిగే మినీ జాతర తేదీలను (వడ్డెలు) పూజారుల సంఘం ప్రకటించింది. మినీ జాతరకు తగిన ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖకు పూజారులు లేఖ రాశారు. తెలంగాణ కుంభమేళ మేడారం మహా జాతర రెండేళ్లకోసారి జరుగుతుంది. ఐతే మహా జాతర జరిగిన మరుసటి యేట ఆదివాసీలు పండుగ నిర్వహించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతుంది. ఆదివాసీల పండుగ మినీ జాతరగా ప్రాశస్త్యంలోకి వచ్చింది.మహాజాతర తరహాలోనే మినీ జాతర కూడా నిర్వహిస్తారు. 2025 ఫిబ్రవరి మాసంలో నిర్వహించే మినీజాతరను ఫిబ్రవరి 12వ తేదీన

మిగతా 3 లో



## నాసిరకంగా చెక్ డ్యాం కరకట్ట నిర్మాణం

**లోతును తగ్గించారు.. నేలపైనే ఎత్తుగా నిర్మించారు**

**గిరిజన రైతులకు అందని నష్టపరిహారం**

**నవ తెలంగాణ - జూలూరుపాడు**

మండల పరిధిలో బేతాళపాడు గ్రామం పంచాయతీ చీపురు గూడెం గ్రామంలో చెక్ డ్యాం నిర్మాణం ఎంతో వ్యయంతో నిర్మించారు. నిర్మాణ లోపంతో చెక్ డ్యామ్ కరకట్ట అధ్వానంగా తయారయిందని భారతీయ గోర్ బంజారా పోరాట సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్, బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు, ఎంహెచ్పీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు జర్రిపోతుల నరేష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెక్ డ్యాం లోతు నుండి నిర్మాణం చేయాలి, అలాంటిది లోతు తవ్వకుండా కట్టను పైనే పెంచినటువంటి పరిస్థితి వల్ల వరద తీవ్రతకు భారీ కోతలకు గురవుతున్న పరిస్థితి నెలకొంది అన్నారు. అదే విధంగా చెక్ డ్యాం నిర్మాణ దశలో చుట్టూ ఉన్న రైతుల పొలాలను చిన్నాభిన్నం చేసి నష్టపరిహారం ఇస్తామని చిల్లిగవ్వగూడా ఇవ్వకుండా చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. సంబంధిత కాంట్రాక్టర్ తక్షణమే నాసిరకంగా నిర్మించినటువంటి కరకట్టకు మరల మరమ్మతులు చేయాలనాన్నరు. అలాగే నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు చందావత్ లచ్చు, హుస్సేన్, ఇస్లావత్ నాగు, బానోత్ బిక్కు తదితరులు పాల్గొన్నారు.



## రాజుపేట గ్రామంపై సింగరేణి స్పష్టతనివ్వాలి

**బాపనగుంట, రాజుపేట గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించండి**

- **సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొడిశాల రాములు**

**టీ మీడియా,అక్టోబర్ 26, మణుగూరు**

మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట గ్రామంపై సింగరేణి స్పష్టత నివ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొడిశాల రాములు డిమాండ్ చేశారు. శనివారం మణుగూరు శాఖ మహాసభ ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజుపేట, బాపనగుంట గ్రామ ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు. బాపనకుంట గ్రామంలో సైడ్ కాలువలు నిర్మించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయాలన్నారు. పెరుగుతున్న ధరలను అదుపు చెయ్యాలని డిమాండ్ చేశారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ఒరిగిందేమీ లేదని, ఇప్పుడు పాలిస్తున్న కాంగ్రెస్ అదే పరిస్థితిని కొనసాగిస్తుందన్నారు. రాజుపేట గ్రామంలో అభివృద్ధికి నోచుకోక చాలా సంవత్సరాలు అవుతుందన్నారున. సింగరేణి పరిహాక ప్రాంతమైన రాజపేటకు సింగరేణి స్వస్థత ఇవ్వాలని వారి కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన పరిస్థితి సింగరేణి పై ఉందని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి ఈ రెండు గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించి రెండు గ్రామాలకు ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ శాఖ మహాసభలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సత్ర పల్లి సాంబశివరావు, డి.కోటయ్య, సీతమ్మ, ఆదిలక్ష్మి వెంకటేశ్వర్లు, ఎల్లమ్మ, మరి కొంతమంది పాల్గొన్నారు. నూతన శాఖ కార్యదర్శిగా డి.కోటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

- **ఎంపీపీఎస్ పాఠశాల సందర్శన**

**టీ మీడియా, అక్టోబర్ 26, దమ్మపేట**

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం గండుగులపల్లి క్యాంప్ కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి పలు సమస్యలపై వచ్చిన వారి నుండి దరఖాస్తులు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం గండుగులపల్లి ఎంపిపిఎస్ పాఠశాలలను జారె సందర్శించారు. పాఠశాలలో మెరుగైన వసతుల కల్పన కోసం నిధులు మంజూరు చేయగా సంబంధిత నిధులను మంచి ప్రణాళికతో విద్యార్థులకు ఉపయోగ పడే విధంగా, మెరుగైన వసతుల కోసం ఉపయోగించుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అక్కడ నుండి గండుగులపల్లి వివిఆర్ కాంప్లెక్స్‌లో పూనెం నర్సింహారావు నూతనంగా ఏర్పాటు చేసుకున్న నాని ఫొటో గ్రఫీ సెంటర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**మినీ అంగన్‌వాడీ టీచర్‌లకు పెండింగ్ వేతనం చెల్లించాలి**

మినీ అంగన్‌వాడీ టీచర్‌లకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సీఐటియు ఆధ్వర్యంలో కోరారు. ఈ మేరకు శనివారం మండలంలోని గుండుగలపల్లి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేస్తూ పూర్తి వేతనం చెల్లించే విధంగా ఆర్థిక శాఖ ట్రెజరీలో అప్‌డేట్ చేయాలని కోరుతూ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక పోరాటాల ఫలితంగానే మినీ టీచర్లను మెయిన్ టీచర్లుగా ప్రభుత్వం గుర్తిస్తూ జీవో తీసుకొచ్చిందని అన్నారు. ఈ జీవోతో మా బతుకులు ఇప్పటికైనా బాగుపడే అవకాశం వచ్చిందని వెట్టిచాకిరి నుండి విముక్తి అయ్యామని పెరిగిన వేతనాలు ఆర్థికంగా కుటుంబ అవసరాలకు ఉపయోగపడతాయని వారు సంతోషించారని అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల వీరికి నిరాశే మిగిలిందని ఈ ఐదు నెలల వేతనాలు పాత పద్ధతిలో సగం వేతనాలు చెల్లించటం దుర్మార్గమని అన్నారు. అప్‌గ్రేడ్ అయిన అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయాలను నియమించాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, ఎన్నికల సందర్భంగా అంగన్‌వాడీలకు ఇచ్చిన రూ.18వేల వేతన వాగ్దానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సూరమ్మ, జ్యోతి, వెంకటేశ్వరమ్మ, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# మేఘా సంస్థకు మరో అరుదైన అవకాశం..

**-స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ బాధ్యతలు**

**టీ మీడియా, అక్టోబర్ 26,హైదరాబాద్ బ్యూరో**

:తెలంగాణలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియలో మరో ముందడుగు పడింది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి ముందుకు వచ్చింది మేఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ . మొత్తం యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి మేఘా కంపెనీ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి 200 కోట్ల సాయం ప్రకటించింది. వీటితో యూనివర్సిటీ క్యాంపస్‌లో అవసరమైన భవనాలన్నింటినీ నిర్మించే బాధ్యతలను స్వీకరించింది.తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకువచ్చేలా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా హైదరాబాద్ శివారులో ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులు ఉండేలా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మించాలని సంకల్పించారు. ఇటీవల రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ బోర్డుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 100కోట్లు కేటాయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అలాగే యూనివర్శిటీ పూర్తిస్థాయి నిర్వహణకు కార్పస్‌ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రప్రభుత్వానికి అండగా ఉండేందుకు మేఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా యూనివర్సిటీ భవన నిర్మాణ బాధ్యతలను మేఘా ఇంజనీరింగ్ సంస్థ స్వీకరిస్తున్నట్లు ప్రకటించింది.శనివారం(అక్టోబర్ 26) సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో మేఘా సంస్థ ఎండీ కృష్ణారెడ్డి నేతృత్వంలోని కంపెనీ ప్రతినిధుల బృందం సంప్రదింపులు జరిపింది. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకునేందుకు అంగీకరించింది. ఈమేరకు సర్కార్ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో స్కిల్స్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణం చేపడుతామని మేఘా సంస్థ ప్రకటించింది.యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో మేఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. సీఎస్ఆర్ నిధులతో ఈ క్యాంపస్ నిర్మాణానికి మెఘా కంపెనీ ముందుకు వచ్చినందుకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. అకడమిక్ బిల్డింగ్, వర్క్‌షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ బిల్డింగ్ నిర్మిస్తామన్న మేఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి తెలిపారు.ఇప్పటికే ఆర్కిటెక్ట్ నిపుణులతో తయారు చేయించిన యూనివర్సిటీ భవన నిర్మాణ నమూనాలను, డిజైన్లను మేఘా సంస్థ ప్రతినిధులు ఈ సమావేశంలో ప్రదర్శించారు. వారం రోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. నవంబర్ 8వ తేదీ నుంచి యూనివర్సిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వం తరఫున అందుకు అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఇందుకు అనుగుణంగా మార్పులతో ప్రతిష్టాత్మక నిర్మాణానికి సంసిద్ధత వ్యక్తం చేశారు మేఘా సంస్థ ప్రతినిధులు.ఇటీవల తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ బోర్డుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. సమావేశంలో మంత్రులు, వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సంబంధించి కీలక అంశాలను సమావేశంలో పాల్గొన్న పారిశ్రామికవేత్తలకు అధికారులు వివరించారు. యూనివర్శిటీ నిర్వహణకు ఎవరికి తోచింది వారు వివిధ రూపాలలో సహకారం అందించాలని సీఎం కోరారు. ఈ ఏడాది నుంచే స్కిల్ యూనివర్శిటీలో ప్రారంభించే పలు కోర్సులతోపాటు కీలక అంశాలను అధికారులు.. పారిశ్రామిక వేత్తలకు వివరించారు.తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న సీఎం ఆలోచన గొప్పదని పలువురు పారిశ్రామికవేత్తలు కొనియాడారు. మంచి విజన్ ఉన్న నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అంటూ ప్రశంసించారు. యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా నియమించారు.



# చదువుతోనే సమస్తం సాధ్యం: కలెక్టర్



**ప్రత్యేక చొరవతో రూపుమారిన రెసిడెన్షియల్ పాఠశాల**

**టీ మీడియా,అక్టోబర్ 26,నల్లగొండ:**

గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరూ బాగా చదువుకోవాలని ఆయన తపన. ఎందుకంటే తాను సైతం ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రస్తుతం సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్నాడు కాబట్టి చదువు విలువ ఆయనకు బాగా తెలుసు. ఆయన మరెవరో కాదు మన నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి.నిత్యం పరిపాలన వ్యవహారాలలో బిజీగా ఉండే జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి జిల్లాకు వచ్చిన వెంటనే విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగానే తను ఎక్కడ పర్యటనకు వెళ్లినా తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రులను, పాఠశాలలను తనిఖీ చేయడం ఆయన ఆలవాటు చేసుకున్నారు. ఈ క్రమంలో గత నెల 24 న నల్గొండ జిల్లా కేంద్రంలోని బోయవాడలో ఉన్న ప్రభుత్వ పట్టణ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. ఆరోజు ఆయన పాఠశాలను సందర్శించినప్పుడు పాఠశాలలో పెచ్చులూడిపోయి, రంగులు వెలిసిపోయి, వైర్లు వేలాడుతూ, కిటికీల పక్కనే ఉన్న ముళ్ల పొదలు, టాయిలెట్ నీరు బయట పారుతు, కిచెన్ సరిగా లేక, క్లాస్ రూమ్ లలో సరైన బెంచీలు, వసతులు లేక, అలాగే విద్యార్థులకు యూనిఫామ్, చదువుకునేందుకు పుస్తకాలు,దుప్పట్లు లేని సమస్యలు దర్శనమిచ్చాయి. అంతేకాక భోజనం సైతం నాణ్యతగా లేక, మెనూ ప్రకారం భోజనం లేక విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా ఆ రోజు విద్యార్థులే జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకువచ్చారు. ఇవన్నీ చూసి చలించిపోయిన జిల్లా కలెక్టర్ తక్షణమే పాఠశాల పరిస్థితులలో మార్పులు రావాలని, పాఠశాలకు మరమ్మతులు చేపట్టాలని, టాయిలెట్లు మరమ్మతులు చేయించడమే కాకుండా, వేలాడుతున్న వైర్లను సరిచేసి ట్యూబ్ లైట్లు,ఫ్యాన్లు ఏర్పాటు చేయించి, కలర్లు వేయించి విద్యార్థులకు సరిపడా భోజనం ఏర్పాటు చేయాలని, బట్టలు, పుస్తకాలు వెంటనే ఇవ్వాలని విద్యాశాఖ అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. వీటిని అమలు చేయకపోతే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థి అయినందున కలెక్టర్ విద్యార్థుల బాధలను అర్థం చేసుకొని విద్యార్థులకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు, పాఠశాలను ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని అధికారులకు కాకుండా సిసికి బాధ్యతలను అప్పగించారు.కాగా తాను ఇచ్చిన హామీ ఎంతవరకు అమలు అయ్యిందో తెలుసుకునేందుకు తిరిగి జిల్లా కలెక్టర్ శనివారం బోయవాడ పట్టణ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేశారు. అయితే గత నెలకి, ఈ నెలకు పాఠశాల రూపు రేఖలు మారిపోయాయి. పాఠశాలలో అడుగుపెట్టినప్పటి నుండి అన్ని వైపులా మార్పు స్పష్టంగా కనిపించింది. మధ్యాహ్న భోజనం సమయంలో తనికి కి వెళ్లిన జిల్లా కలెక్టర్ విద్యార్థులతో భోజనం గురించి ఆరా తీయగా, గతంలో కంటే ఇప్పుడు భోజనం బాగా పెడుతున్నారన్న సమాధానం విద్యార్థుల నుంచి వచ్చింది. అంతే కాక పాఠశాలలోని అన్ని తరగతి గదులు, పై అంతస్తులోని హాలు మరమ్మతులు, వైర్లు సరి చేయించి అన్ని గదులలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, రంగులు వేయించడం, అలాగే టాయిలెట్స్ మరమ్మతులు చేయించి వంటగది శుభ్రంగా ఉండడం గమనించిన జిల్లా కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. తాము అడిగిన వెంటనే అన్ని సౌకర్యాలు కల్పించి బాగా చదువుకునేందుకు అవకాశాలు కల్పించిన జిల్లా కలెక్టర్ కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా పాఠశాలలో ఏవైనా మరమ్మతులు చేపట్టాల్సి ఉంటే చేయాలని, విద్యార్థులు చదువుకునేందుకు అన్ని రకాల సౌకర్యాలు ఉండాలని, అప్పుడే వారు బాగా చదువుకుంటారని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నారు. అయితే జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పనితీరును మెరుగుపరిచే విధంగా కలెక్టర్ చొరవ తీసుకోవాలని జిల్లాలోని అన్ని వర్గాల నుండి డిమాండ్ వినిపిస్తుంది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి సంబంధిత అధికారులు ఉన్నారు.

# కాంగ్రెస్ కార్యాలయాలుగా పోలీస్ స్టేషన్లు

**-బీఆర్ఎస్ పార్టీ నేతలు**

**టీ మీడియా, అక్టోబర్ 26,పాలకుర్తి:** గిరిజనుల నిరసనకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపింది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేతృత్వంలో మృతుడి కుటుంబ సభ్యులు, గిరిజన సంఘాలకు అండగా నిలిచారు.తెలంగాణ రాష్ట్ర పోలీస్ వ్యవస్థ పనితీరుపై బీఆర్ఎస్ పార్టీ నేతలు సంచలన వ్యాఖ్యలు..!రాష్ట్రంలో పోలీస్ స్టేషన్లు కాంగ్రెస్ కార్యాలయాలుగా మారాయని, శాంతిభద్రతలు అదుపుతప్పి నేరాలు, హత్యలు పెరిగి పోతున్నాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. అనుభవంలేని పాలనలో తెలంగాణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రేవంత్ రెడ్డి కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందని ధ్వజమెత్తారు. ముఖ్యంగా వరంగల్ లో పోలీస్ వ్యవస్థ పూర్తిగా అదుపు తప్పిందంటూ బీఆర్ఎస్ నేతలు ఆందోళన బాటపట్టారు. ఇందులో భాగంగా మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, మధుసూధనాచారి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పాలకుర్తిలో జరిగిన ధర్నాలో హాట్ కామెంట్స్ చేశారు బీఆర్ఎస్ నేతలు. వారం రోజుల క్రితం పాలకుర్తి పోలీస్ స్టేషన్లో శ్రీను అనే గిరిజనుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. శ్రీను మరణ వాంగ్మూలం రాజకీయ దుమారం రేపుతుంది. భార్యాభర్తల పంచాయతీలో అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకు పోలీసులు అతన్ని కొట్టారని అందువల్లే శ్రీను చనిపోయాడని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపించారు. గిరిజనుడి ఆత్మహత్య నేపథ్యంలో గిరిజన సంఘాలు గత వారం రోజుల నుండి నిరసనలు తెలుపుతున్నారు. బాధ్యులైన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకొని వారిని ప్రోత్సహించిన అధికార పార్టీ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నారు..గిరిజనుల నిరసనకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపింది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేతృత్వంలో మృతుడి కుటుంబ సభ్యులు, గిరిజన సంఘాలకు అండగా నిలిచారు. ఈ ధర్నాలో శాసనమండలి పక్ష నేత మధుసూధనచారితో పాటు మాజీమంత్రి సత్యవతి రాథోడ్ ఇతర బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు గిరిజనులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు..పోలీస్ స్టేషన్లు కాంగ్రెస్ పార్టీ నాయకుల సెటిల్మెంట్లకు అడ్డగా మారాయని ఆరోపించారు.. గిరిజనుడు శ్రీను మరణం ప్రభుత్వ హత్యే అని.. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన దారి తప్పిందని ఆరోపించారు. శాంతి భద్రతలు రక్షించాల్సిన పోలీసులే రోడ్డెక్కి నిరసన తెలిపే దుస్థితి నెలకొందని కాంగ్రెస్ పాలనలో పోలీసుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుప్ప కూలుతుంది ఆరు నెలల్లో బీఆర్ఎస్అధికారంలోకి రాబోతుందన్నారు.కాంగ్రెస్ పార్టీలో త్వరలో బాంబులు పేలబోతున్నాయన్న ఎర్రబెల్లి, ఆ పార్టీ నాయకులే ప్రభుత్వాన్ని కూల్చడానికి రొడ్డెక్కుతున్నారని మీపై మీరే బాంబులు వేసుకుంటున్నారు. మేం బాంబులు వేయాల్సిన అవసరం లేదన్నారు. ఆరు నెలల్లోనే ఈ ప్రభుత్వం కుప్ప కూలడం కాయమని బీఆర్ఎస్ నేతలు జోస్యం చెప్పారు.మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కూడా శాంతి భద్రతలపై ఆసక్తికర కామెంట్స్ చేశారు. పోలీసులు కాంగ్రెస్ నాయకులకు బానిసలు కాకండి.. పోలీస్ డ్రెస్ కు ఉన్న గౌరవాన్ని కాపాడాలని అన్నారు.. రాష్ట్రంలో నేరాలు, హత్యలుపెరిగాయని..రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఉన్నాడో.. లేదో.. తెలియడం లేదన్నారు. వరంగల్ లోసి ఐ మైనర్ బాలికపై అత్యాచారయత్నం చేస్తే మూడు రోజులు వరకు కేసు పెట్టకుండా ఆపారని ఆరోపించారు.సీఎం రేవంత్ రెడ్డికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందన్న శాసన మండలి పక్షనేత మధుసూదనా చారి వరంగల్ పోలీస్ వ్యవస్థపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పోలీస్ స్టేషన్లే కాంగ్రెస్ కార్యాలయాలుగా మారాయని అనుభవంలేని పాలనలో తెలంగాణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు.




# కార్యకర్తలకు అండగా ఉంటాం

**టి మీడియా, అక్టోబర్ 26,మంగళగిరి :** ఆపదలోని కార్యకర్తలను ఏ విధంగా ఆదుకుంటామో చేసి చూపిస్తామని టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం పునః ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ఒకేసారి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభ్యత్వ నమోదులో భాగంగా పార్టీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ?100 తీసుకుని సీఎం చేతుల మీదుగా మొదటి సభ్యత్వాన్ని నమోదు చేశారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని, కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండాలని ఈ సందర్భంగా చంద్రబాబు టీడీపీ శ్రేణులను సూచించారు.

### కార్యకర్తల కష్టంతోనే అధికారంలోకి..

పార్టీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వందల, వేల మంది కార్యకర్తల కృషి ఫలితంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి టీడీపీ పార్టీ సేవలు అందిస్తోందన్నారు. పార్టీ కోసం అనేక మంది కార్యకర్తలు, నేతలు వివిధ స్థాయిల్లో కష్టపడి పని చేశారని ఆయన తెలిపారు. పార్టీ కోసం పోరాడి అనేక కేసులు పెట్టించుకున్నారని, జైలుకు వెళ్లారని, ఆస్తులు పోగొట్టుకున్నారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి కార్యకర్తలకు కచ్చితంగా టీడీపీ పార్టీ అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన పలువురు కార్యకర్తలతో ఆయన వీడియో కాల్ లో మాట్లాడారు. గతంలో బీమా రాని 73 మందికి రూ.2లక్షల చొప్పున చంద్రబాబు అందించారు.

**అయిదు లక్షల ప్రమాద బీమా..**

టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చంద్రబాబు తీసుకున్నారు. అదే విధంగా సభ్యత్వం తీసుకున్న వారికి ?2 లక్షల నుంచి ?5 లక్షల వరకూ ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. రూ.లక్ష కడితే పార్టీలో శాశ్వత సభ్యత్వం లభిస్తుంది. ప్రమాదవశాత్తూ చనిపోతే మట్టి ఖర్చుల కింద ?10 వేలు తక్షణసాయం అందజేస్తారు. అలాగే బాధిత కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం ఆర్థికసాయం అందిస్తారని తెలిపారు.

**కర్నూలులోనూ..**

కర్నూలు జిల్లా టీడీపీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రూ.లక్ష కట్టి మంత్రి భరత్ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వ నమోదులో జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచేలా కార్యకర్తలు, నేతలు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. సభ్యత్వం తీసుకున్న వారికి అనేక ప్రయోజనాలు ఉంటాయని, ఆపద సమయంలో పార్టీ అండగా నిలబడుతుందని ఆయన హామీ ఇచ్చారు. బాపట్ల జిల్లా సంతమాగులూరులో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు.




## వార్డు ఆఫీసర్ పై దాడిని ఖండిస్తూ నిరసన

**టి మీడియా, అక్టోబర్ 26ఖమ్మం :**
వనపర్తి జిల్లా కొత్తకోట మునిసిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్ జయరామ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ ఖమ్మం వార్డు ఆఫీసర్లు నిరసన తెలిపారు. శుక్రవారం మేనేజర్ సమక్షంలో కొత్తకోట మునిసిపల్ చైర్ పర్సన్ భర్త అయిన పొగాకు విశ్వేశ్వర్ అకారణంగా వార్డు ఆఫీసర్ అయిన మామిండ్ల జయరామ్ ను వివాదంలో ఉన్న ఫైల్ మీద సంతకం పెట్టమని ఒత్తిడి చేయడంతో జయరామ్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఫైలుపై తాను సంతకం చేయనని చెప్పడంతో తాను చెప్పిన పని చేయవా అని చైర్ పర్సన్ భర్త అయిన పొగాకు విశ్వేశ్వర్ జయరామ్ ను అహంకారపూరిత ధోరణితో సాక్షాత్తు మున్సిపల్ మేనేజర్ సమక్షంలో కొట్టడం జరిగిందన్నారు.ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ ఖమ్మం నగర పాలక కార్యాలయంలోని వార్డు ఆఫీసర్లందరూ భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేసారు. అకారణంగా, అహంకార పూరిత ధోరణితో తమ తోటి వార్డు అధికారిని కొట్టి ఈ సంఘటనకు కారణమైన వనపర్తి జిల్లా కొత్తకోట మునిసిపల్ చైర్ పర్సన్ భర్త పొగాకు విశ్వేశ్వర్ ను చట్టరీత్యా శిక్షించాలని, అతని పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆన్ డ్యూటీ లో ఉన్న ఉద్యోగస్తులకు రక్షణ ఇవ్వాలని డిమాండ్ చేసారు. అనంతరం ఖమ్మం అసిస్టెంట్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం వార్డు ఆఫీసర్లు వస్రం, సైదులు, లింగరాజు, సురేందర్, బిక్కం, అప్పయ్య, రమేష్, మల్లయ్య, శ్రీదేవి, హైమావతి, మాధవ్, శ్రీనివాస రావు, పల్లవి, జోష్ణ, సాయి, తదితర వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

## సభ్యత్వంతో కుటుంబానికి భరోసా

**-టిడిపి మండల యూనిటీ ఇన్చార్జి**



**టీ మీడియా, అక్టోబర్ 26, మహానంది:**తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో ప్రతి కార్యకర్త కుటుంబానికి భరోసా లభిస్తుందని టిడిపి నాయకులు, మండల యూనిట్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలోని ఆయన స్వగృహంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలుగుదేశం పార్టీకి పునాది కార్యకర్తలు అని, ప్రతి కార్యకర్త సభ్యత్వం తీసుకోవాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు వంద రూపాయలు చెల్లించి నమోదు చేసుకోవాలన్నారు.ప్రమాద బీమా రూ.5లక్షలు ఉంటుందని, ప్రమాదవశాత్తు మరణిస్తే తక్షణం మట్టిఖర్చుల కింద రూ.10వేలు అందించడంతోపాటు కార్యకర్త కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు.ప్రతి కార్యకర్త సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు.

## కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**టీ మీడియా ,అక్టోబర్ 26, చిన్నచింతకుంట:**
దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలమ్ లాల్కోట నెల్లికొండి గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి చింతకుంట మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు స్థానిక నాయకులు, అధికారులతో కలసి లబ్దిదారులకు చెక్ లు పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి , ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పైరవీలకు అవకాశం లేకుండా, పారదర్శకంగా పార్టీలకతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలియజేశారు.

## మోసం చేసిన బీఅర్ఎస్



**-కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్**

**టీ మీడియా, అక్టోబర్ 26, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శినివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీరంగాపూర్ మాజీ జెడ్పిటిసి రాజేంద్ర ప్రసాద్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడూతూ రేవంత్ రెడ్డి నాయకత్వం ఉన్నటువంటి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ప్రజాసేవ చేయాలనేటువంటి విధానంతో ముందుకు వెళ్తా ఉంది. ఒక్కరోజు కూడా పట్టించుకోని అటువంటి బిఆర్ఎస్ బిజెపి పార్టీలు ప్రజలకు నానా విధాలుగా ఇబ్బందులు కలిగించి నాడు పబ్బం గడుపుకున్నారు. కానీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో యావత్తు మంత్రివర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్యాబినెట్ తీసుకునేటటువంటి నిర్ణయాలలో భాగంగా గత 11 సంవత్సరాల నుంచి ఏక్కడ కూడా విపత్తుల సమయంలో నష్టపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకోవడానికి గత చేతకాని ప్రభుత్వాలను నడిపిన పార్టీలకు చంపపెట్టుగా నేడు కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత ప్రభుత్వ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలో దాదాపుగా 253 పాక్షికంగా ఇల్లు దెబ్బతిని ముగ్గురి ఇల్లు పూర్తిగా కోల్పోయి ఉన్న వారికి దాదాపుగా 45 లక్షల రూపాయలు మధ్య దళారీ లేకుండా వారి వారి ఖాతాలో పరిహారం జమ చేయడం జరిగింది. జీవో నెంబర్ 31 ద్వారా ఈ జిల్లాలో దాదాపుగా 1900 వందల ఎకరాలకు సంబంధించినటువంటి 2400 రైతులు ఈ మధ్యకాలంలోనే వర్షాలకు దెబ్బతిన్న వారికి ప్రభుత్వ నిర్ణయించిన ప్రకారంగా ఎకరాకు పదివేల చొప్పున ఈ జిల్లాలో 1,98,67,750 రూపాయలు దాదాపుగా ఈ వనపర్తి జిల్లాలో 20 రకాల పంటలు వేసిన వారికి రైతన్నని ఆదుకోవాలని సంకల్పంతో ఈ కష్టకాలంలో చేయుటనందించి నష్టపారిహారం ఇచ్చినటువంటి ప్రజా ప్రభుత్వం అని కొనియాడారు. 29న చేపట్టబోయే ప్రజలను తప్పుదోవ పట్టించే కార్యక్రమాలు ఇంతవరకు సభాబమని ప్రశ్నించరు.

కాంగ్రెస్పెద్దలు అందరూ సమఆలోచనతో ముందుకెళ్తామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, రాష్ట్ర ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి దేవ్జ నాయక్, వనపర్తి టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరి రాములు, జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు యాదయ్య, చీర్ల జనార్ధన్, బాలరాజు, జానకి రాములు , ఎండి ఇర్షాద్, పెద్దమందడి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెంటన్న , సింగర్ నాయకులు సహదేవుడు, శనాయిపల్లి వెంకటస్వామి గౌడ్ , గోపాల్పేట కావలి చంద్రశేఖర్ పాల్గొనడం జరిగింది.

## స్వచ్ఛంధ సంస్థల సాయంతో సేవలు

**ఎస్సై రామారావు**



**టీ మీడియా, అక్టోబర్ 26,కారేపల్లి:**
కారేపల్లి%–%కామేపల్లి మండలాల సరిహద్దులలోని ఊటవాగు ఆదివాసీ గూడెంలో అంగన్‌వాడీ ఏర్పాట్కెంది. ఎస్సై పుష్పాల రామారావు చొరవ, స్వచ్ఛంద సేవకులు రిట్కెర్డ్ విద్యుత్ శాఖ ఉద్యోగి కొంగర రామచంద్రరావు దాతృత్వంతో ఊటవాగు వద్ద రేకుల షెడ్డును నిర్మాణం చేసి ఆదివాసీ బిడ్డలను పౌష్టికాహారం, చదవు దరిచేరింది. ఎర్రబోడు గ్రామానికి 3 కిలోమీటర్ల దూరంలోని అడవిలో ఎటువంటి రవాణా సౌకర్యం లేకుండా కేవలం కాలి బటలోచేరుకునే ఆదివాసి గిరిజన గూడెం వూటవాగు. ఇక్కడ 26 గుడిసెలతో 100 మంది వలస గుత్తి కోయలు గత 17 యేండ్ల గా నివాసముంటున్నారు.ఈ గూడెములో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం కూడా లేకపోవడం తో బడి ఈడు ఉన్న పిల్లలు దాదాపు 15 నుండి 20మంది పశువుల, మేకల కాయడానికి వెళ్తున్నారు. గతములో ఒక సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల ఒక పూరిపాక లో నడువగా అది గాలి వానకు కొట్టుకు పోవడముతో రెండేండ్ల క్రీతం మూతబడింది.గతంలో కారేపల్లి ఎస్ ఐ గా పనిచేసిన ప్రస్తుతము ఖమ్మం రూరల్ ఎస్ ఐ గా పనిచేస్తున్న పుష్పాల రామారావు ఈ ఏడాది ఈ గూడెనికి వచ్చి సమయంలో గ్రామ ఆదివాసి యువకులు అంగన్వాడీ కేంద్రం పూరిపాక గాలి దుమారానికి కొట్టుకుపోయిందని కేంద్రం మూత పడ్డదని తెలపడముతో స్పందించి రేకులతో కూడిన ఒక రూమ్ ఐతే బాగుంటుందని భావించి ఖమ్మం కు చెందిన స్వచ్ఛంద సేవకులు రిట్కెర్డ్ విద్యుత్ శాఖ ఉద్యోగి కొంగర రామచంద్ర రావు, దృష్టికి తీసుకువెళ్లి వారి కుమారుడు ఎన్ఆర్ఐ వెంకట రామారావు సహకారముతో దాదాపు రూ.1.20 లక్షల వ్యయమతో రేకులతో కూడిన రెండు రూమ్ లు నిర్మించి బోధన సామాగ్రి ఇతర వస్తువులను కూడా ఏర్పాటు చేశారు. ఐ సి డి ఎస్ కారేపల్లి ప్రాజెక్ట్ సి డి పి ఓ దయమణి ఇతర జిల్లా ఐ సి డి ఎస్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి సహకారముతో అంగన్వాడీ కేంద్రం, దానికి టీచర్ ని ఏర్పాటు చేయించడం లో ఎస్సై విజయం సాధించారు. దీంతో ఆదివాసి గర్భిణీ స్త్రీ లకు, చిన్న పిల్లలకు పౌష్టికహారం అందించి వారికి ప్రాథమిక విద్య అందేవిధముగా ఏర్పాటు చేయటం జరిగింది. ప్రస్తుతం ఈ కేంద్రం లొ 15 నుండి 20 మంది పిల్లలు విద్యానభ్యసించేందుకు మరియు పదుల సంఖ్యలో గర్భిణీ ఆదివాసీ మహిళలకు పౌష్టికహారము అందే అవకాశం కలిగింది. అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయించేందుకు చొరవ చూపి వలస ఆదివాసి గిరిజన బిడ్డలు బడిబాట పట్టేలా కృషి చేస్తున్న ఖమ్మం రూరల్ ఎస్ ఐ పి రామారావు కు, రూమ్ నిర్మాణానికి నిధులు,ఇతర విద్య సామాగ్రి అందించిన స్వచ్ఛంద సేవకులు కొంగర రామచంద్ర రావు కు, ఐ సి డి ఎస్ అధికారులకు వూటవాగు ఆదివాసులు కృతజ్ఞతలు తెలిపారు.




## ఓటు నమోదు ప్రారంభించిన పిఆర్‌టియు

**టి మీడియా, అక్టోబర్ 26,వైరా:**
ఈ సందర్భంగా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెలిశెట్టి నరసింహారావు వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అర్హత ఉన్న ఉపాధ్యాయులందరి ఓటు నమోదు చేసుకోవాలని కోరుతూ రాబోయే ఎన్నికలలో పిఆర్టియు అధికారిక ఎమ్ ఎల్ సి అభ్యర్థి రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత పిఆర్టియుదిఉపాధ్యాయులందరిది అని తెలిపారు. ఈకార్యక్రమంలో పిఆర్ టి యు సీనియర్ బాధ్యులు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డి సత్యనారాయణ, పి ఆర్ టి యు బాధ్యులు అన్నాబత్తుల రమేష్ గూడపాటి శ్రీనివాసరావు, జె.యాకోబ్, చిలుకూరు ఐజాక్, కొండలరావు, రాఘవరావు, కిషన్, ఆర్ వి రామకృష్ణ , పిఆర్టియు మహిళా బాధ్యులు శైలజ, సిద్దికి, నాగమణి, సరస్వతి, సౌజన్య, వెంకట బ్రహ్మం, కృష్ణార్జునరావ్, హుస్సేను, మనోజ్, పాపారావు సిఆర్పిఎస్ కృప తదితరులు పాల్గొన్నారు.



## మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ

**టీ మీడియా, అక్టోబర్ 26, ఆత్మకూరు**
:ఆత్మకూరులోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో భాగంగా మండల స్థాయి అధికారులు పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంఈఓ, మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సూపర్వైజర్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ నెంబర్ విజయకుమార్, ఎంపీ ఓ జిల్లా బాలలపరిరక్షణ విభాగం, అంగన్వాడి టీచర్ లు బాలికలు బాలురు పాల్గొనడం జరిగింది. ఈ మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో భాగంగా మండల ఎస్సై నరేందర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు లోపు అమ్మాయిలకు, అదేవిధంగా 21 సంవత్సరాలు లోపు అబ్బాయిలకు వివాహం జరిపినట్లైతే రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని, అంతేకాకుండా అమ్మాయిపై అబ్బాయి లైంగిక దాడి జరిపినట్లైతే ఫోక్సో ఆక్ట్ విధించబడుతుందని కమిటీలో భాగంగా వివరించడం జరిగింది అదేవిధంగా 18 సంవత్సరాల లోపు అబ్బాయిలను అమ్మాయిలను పనిలో పెట్టుకున్నట్లయితే చైల్డ్ లేబర్ యాక్ట్ కింద శిక్ష అర్హులని వారికి లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని వివరించారు. అమ్మాయిలు ముఖ్యంగా అబ్బాయిల పట్ల జాగ్రత్త వహిస్తూ తమ ఉన్నత విద్యను అభ్యసించాలని ఎటువంటి చెడు అలవాట్లకు బానిస కాకుండా దూరంగా ఉండాలని వివరించడం జరిగింది. ఎవరైనా అపరిచిత వ్యక్తులు లేదా కుటుంబంలోని వ్యక్తులు గాని లేదా స్నేహితులలో గాని అమ్మాయిల పట్ల అసభ్యకరమైన ప్రవర్తన చూపినట్లయితే వెంటనే 100కు ఫోన్ చేయాలని లేదా 1098ఫోన్ చేయాలని వివరించడం జరిగింది.



## పండుగ పూట పస్తులేనా

**జీపీ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి**

**టీ మీడియా, అక్టోబర్ 26,కారేపల్లి:**
పండుగల సమయంలో కార్మికులను ప్రభుత్వం పస్తులుంచుతుందని జీపీవర్కర్స్ యూనియన్(సీఐటీయు) జిల్లా నాయకులు ఎస్.కె.హుస్సెన్ ఆవేదన వ్యక్తం చేశారు. జీపి కార్మికుల వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కారేపల్లి మండలంలోని జీపీ కార్యాలయాల వద్ద కార్మికులు భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. భజ్యాతండా జీపీ కార్యాలయం వద్ద జరిగిన నిరసనలో పాల్గని హుస్సెన్ మాట్లాడుతూ నిత్యం గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్న జీపీ కార్మికుల పట్ల ప్రభుత్వం వివక్షత ప్రదర్శిస్తుందన్నారు. అన్ని జిల్లాలలో జీపీ కార్మికులకు వేతనాలి అందినా ఖమ్మంలో అధికారుల తప్పిదంతో వేతనాలు అందలేదన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి దీపావళి పండుగల లోపు వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. జీపీ కార్మికులతో వెట్టి చాకిరి చేయించే జీవో నెం. 51 సవరించాలని మల్టీపర్పశ్ విధానాన్ని రద్దుచేయాలని, మరణించినకార్మికుల కుటుంబాలకు రూ.10లక్షల పరిహారం, కుటుంబంలో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జీపీ వర్కర్స్ నాయకులు అజ్మీర సుక్యా, మాలోత్ పాప్యా, బానోత్ మోహన్, గుగులోత్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లికి కానుక ఇస్తా.. పండుగలకు చీరలు పంచుతా

**అభివృద్దే పరమార్ధంగా పని చేస్తా**

**మేనిఫెస్టో విడుదల చేసిన గౌసుద్దీన్**



**టీ మీడియా, అక్టోబర్ 26,కారేపల్లి:**
మీ సేవకున్ని రాబోయే సర్పంచ్ ఎన్నికలలో ఆదరించండి... అడబిడ్డల పెళ్ళికి కానుక ఇస్తా... పండుగలకు చీరలు పంచుతా నంటూ ఆకర్షనీయమైన మేనిఫెస్టోను విడుదల చేశాడూ కారేపల్లికి చెందిన బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షేక్ గౌసుద్దిన్. నిరంతరం సేవా కార్యక్రమాలతో ప్రజలలో ఉంటే గౌసుద్దీన్ గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకోని ముందస్తుగానే సర్పంచ్ గెలిస్తే తాను చేయబోయే కార్యక్రమాలను కరపత్రం రూపంలో మేనిఫెస్టోను తయారు చేసి పంపిణి చేస్తున్నాడు. సింగరేణి గ్రామాన్ని ఆదర్శపంచాయతీగా తీర్చిదిద్దుతానని, సేవే పరమార్ధంగా నిరంతరం ప్రజలలో ఒకడిగా ఉంటానంటూ వాగ్దానం చేస్తూ ప్రభుత్వం నిధులతో పాటు తన సొంతంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తానని మేనిఫెస్టో లో పేర్కొన్నాడు. ప్రతి ఇంటికి మినరల్ వాటర్, సైడ్ డ్రైనేజీలు, ప్రతి గల్లికి సీసీరోడ్లు, స్మశాన వాటికల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపాడు. సొంత నిధులతో ఆడపిల్ల పెళ్లి కానుక రూ.10116, బతుకమ్మ చీరలు, రంజాన్ తోపా, దివ్యాంగులకు 10 కిలోల సన్న బియ్య, గుడిలోని పూజార్లు, మసీద్ మొజన్,మొలిసాబ్‌లకు ఏడాదికి రూ.10వేలు, గ్రామంలో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ.10వేలు అందిస్తానంటూ తన మేనిఫెస్టోలో పేర్కొన్నాడు.తనను ఆశీర్వదించండి... పదితరాలు గుర్తుండేలా అభివృద్ధి చేసి చూపుతానంటూ మేనిఫెస్టోలో తాను చేయబోయే పనులను పేర్కొన్నాడు. గౌసుద్దీన్ మేనిఫెస్టో అందరిని ఆకర్షిస్తుంది. సింగరేణి గ్రామపంచాయతీ కులలగణన అనంతరం బీసీ అవుతుందనే ధీమాతో గౌసుద్దీన్ తన ప్రచారపర్వానికి సాగిస్తున్నాడు.

# బుక్కీపర్ తొలగింపు

**-అధికారికంగా ప్రకటించిన ఏపిఎం**

**టీ మీడియా అక్టోబర్ 26 ,,చిన్నంబావి:**
చిన్నంబావి మండల పరిధి లోని అమ్మాయి పల్లి గ్రామంలో శ్రమ లక్ష్మీ మహిళా సంఘం గత ఇరవై సంవత్సరాల క్రింద ఏర్పడిన సంఘం. ఈ సంఘం గత ఇరవై సంవత్సరాల నుండి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వీపనగండ్ల బ్రాంచ్ లో లోన్లు తీసుకోవడం చెల్లించడం జరుగుతుంది. అదే శ్రమ లక్ష్మీ సంఘం పేరు చెప్పి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జటప్రోల్ బ్రాంచ్ లో పాత శ్రమ లక్ష్మి సంఘం పేరు మిద కొత్త సభ్యులకు పది లక్షల రూపాయల బ్యాంక్ లోను బుక్కీపర్ ఇప్పించారు. పాత శ్రమ లక్ష్మీ సంఘం పేరు మీద, కొత్త సభ్యులకు లోను ఎలా ఇస్తారు. ఎలాంటి తీర్మానం లేకుండా, సభ్యుల సంతకాలు లేకుండా ఎలా లోను ఎత్తిస్తారు అని అధికారులను నిలదీశారు.పాత సంఘానికి అన్యాయం జరిగిందని జులై ఇరువై ఐదు న ఏపిఎం మద్దిలేటి, కి సీసీ తిరుపతయ్య, కి పిర్యాదు చేశారు. స్పందించిన ఏపీఎం మద్దిలేటి, డిపిఎం భాష నాయక్, ఆగస్టు 14వ తేదీన అమ్మాయి పల్లి గ్రామం లో శ్రమ లక్ష్మీ మహిళా సంఘం సభ్యులు ఇచ్చిన పిర్యాదు పై విచారణ చేశారు. అనంతరం గ్రామం లోని శ్రమ లక్ష్మీ మహిళా సంఘం సభ్యులు చేసిన ఆరోపణలను, గ్రామంలో ప్రజాల ద్వారా వివరాలను సేకరించారు. అట్టి వివరాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దృష్టికి తీసుకుపోగ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి అమ్మాయి పల్లి గ్రామంలో జరిగిన అవకతోవకలపై విచారణ చేయాలని అధికారులతో కూడిన ఒక కమిటీ ఏర్పాటు చేశారు. ఆ కమిటీ లోని అధికారులు అమ్మాయి పల్లి, గ్రామానికి వచ్చే ముందు అమ్మాయి పల్లి, గ్రామ బుక్కీపర్ కీ సమాచారం ఇచ్చారు. పూర్తి ఆధారాలతో, రికార్డులను తీసుకొని రచ్చ కట్ట దగ్గరికి రావాలని బుక్ కీపర్ కు సూచించారు. అధికారులు సమాచారం ఇచ్చిన బుక్ కీపర్ స్పందించలేదు. విచారణకు హాజరు కాకపోవడంతో ఆ కమిటీ లోని అధికారులు, గ్రామం లోని శ్రమ లక్ష్మీ మహిళా సంఘం సభ్యులను, వివిధ సంఘల సభ్యులను, కలిసి పూర్తి విచారణ చేసి, ఆధారాలు సేకరించి, సమగ్ర విచారణ చేసిన రిపోర్టు ను కమిటీ అధికారులు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కి అందజేశారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎంక్వయిరీ కమిటీ అధికారులు ఇచ్చిన నివేదిక రిపోర్టు ఆధారంగా అమ్మాయి పల్లి బుక్కీపర్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పని చేశారని గుర్తించి ఆ గ్రామ బుక్కిపర్ ని ఈ నెల ఇరువై మూడవ తేదిన విధుల నుంచి తొలగించినట్లు డిపిఎం భాష నాయక్, ఏపిఎం మద్దిలేటి, అధికారికంగా ప్రకటించారు.



## ముగిసిన పది రోజుల కోడింగ్ శిక్షణా తరగతులు

**టి మీడియా, అక్టోబర్ 26,ఖమ్మం:**
కోడింగ్ పై పట్టు సాధించటం ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గత పది రోజులుగా కళాశాలలో నిర్వహిస్తున్న కోడింగ్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ విద్యార్థులు వారి సబ్జెక్టుల పై అవగాహనతో పాటు కోడింగ్ పై కూడా నైపుణ్యతను కలిగిఉండాలని సూచించారు.ఇంజనీరింగ్ విద్యలో కోడింగ్ కీలకమని ప్రతి విద్యార్థి తమ డిపార్ట్మెంట్ తో నిమిత్తం లేకుండా కోడింగ్ పై పట్టు సాధించాలని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. పైథాన్ మరియు జావా వంటి ఆదరణ కలిగిన కోర్సులు నేర్చుకోవడం ద్వారా బహుళజాతి కంపెనీలలో ఎంపిక సులువుతరం అవుతుందని వారు తెలిపారు. గత పది రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ కంపెనీల ఎంపిక విధానం, పూర్వపు పరీక్ష పత్రాలపై అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు.అటానమస్ హెూదా దక్కటంతో తమ పై మరింత భాధ్యత పెరిగిందని, విద్యార్థులను అన్ని విధాల తీర్చి దిద్దే సదుద్దేశం తో అకడమిక్ షెడ్యుల్లో నిష్ణాతులైన కార్పోరేట్ అధ్యాపకులచే పది రోజులు కోడింగ్ స్కిల్స్ పై శిక్షణను ఇప్పించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ శిక్షణలో విద్యార్థులకు ఇన్ ఫోసిస్, హెచ్.సి.ఎల్., టి.సి.యస్. మరియు ఇతర సాఫ్ట్వేర్ యమ్.ఎన్.సి. కంపెనీలకు అనుగుణంగా తమ విద్యార్థులను తీర్చిదిద్దినట్లు వారు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు అందజేశారు. అనంతరం ట్రైనర్స్ రోహిత్, ఆనంద్ వీరన్ మరియు భరత్ లను సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? యన్. శ్రీనివాసరావు, డా? కె. అమిత్ బింధాజ్, డా? జె. రవీంద్రబాబు, టి.పి.ఓ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**టీ మీడియా ,అక్టోబర్ 26, చిన్నచింతకుంట:**
దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలమ్ లాల్కోట నెల్లికొండి గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి చింతకుంట మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు స్థానిక నాయకులు, అధికారులతో కలసి లబ్దిదారులకు చెక్ లు పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి , ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పైరవీలకు అవకాశం లేకుండా, పారదర్శకంగా పార్టీలకతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలియజేశారు.



## బొగ్గు, గనుల శాఖ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా ఎంపీ వద్దిరాజు

**టి మీడియా, అక్టోబర్ 26,ఖమ్మం బ్యూరో**
:బొగ్గు, గనుల శాఖ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులుగా మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నియమితులయ్యారు. ఈ సంఘం చైర్మన్‌గా బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి వ్యవహరిస్తారు. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఎంపీ రవిచంద్ర పెట్రోలియం సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యులుగా కూడా ఉన్నారు.



## పదవి భార్యది పెత్తనం భర్తది

**-చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు**

**- వార్డు ఆఫీసర్ పై దాడి చేసిన మున్సిపల్ చైర్మన్ భర్త**

**టీ మీడియా, అక్టోబరు 26, వనపర్తి బ్యూరో :**
ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న రాజకీయ రిజర్వేషన్ ఫలాలు మహిళలకు అందడం లేదు. రాజకీయ రంగంలో కూడా మహిళలకు యాభై శాతం రిజర్వేషన్లు వర్తింపజేసి వారిని పాలనా వ్యవహారాల్లో భాగస్వాములను చేయాలనే ప్రయత్నం ఆచరణలో సాధ్యం కావడం లేదు. కొందరు భర్తలు తమ భార్యలను అడ్డం పెట్టుకొని రాజకీయం చూస్తున్నారు. ఏ విషయంలోనూ స్వతంత్రంగా వ్యవహరించలేకుండా చేస్తున్నారు. కొందరైతే ఇంటికే తప్ప గడప దాటారు. వారి భయానికి మహిళలు కూడా సొంత రాజకీయాలు చేయడం లేదు. అధికారిక కార్యక్రమాల్లో సతుల స్థానంలో పతులు ఆధిపత్యం కనబరుస్తున్నారు. పార్టీ సమావేశాలే కాకుండా ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా హాజరవుతున్నారు. పాలకవర్గం సమావేశం తప్ప అన్ని చోట్లా భార్యలకు బదులు భర్తలే అధికారం చెలాయిస్తున్నారు. చివరగా కొన్ని అధికారిక కార్యక్రమాల్లో సైతం ఇలాంటి సంఘటనలు అక్కడక్కడా కనిపిస్తున్నాయి.అధికారిక కార్యక్రమంలో కౌన్సిలర్, మహిళా సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల్లో వారి భర్తలు కూర్చుంటున్నారు. కనీసం ఆ మహిళ ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవడంతో గతంలో జిల్లాలో పలు విమర్శలు వినిపించాయి. ఇదిలా ఉంటే జిల్లా, మండల కేంద్రాల్లో సైతం జరిగే పలు అధికారిక కార్యక్రమాల్లో భర్తలు పెత్తనం చెలాయిస్తున్నారు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. వనపర్తి జిల్లాలోని పలు గ్రామాల్లో ఎక్కువ మంది మహిళా ప్రజాప్రతినిధులు తమ భర్తలు లేదా కొడుకులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇంట్లోనే కాకుండా వార్డులు, మున్సిపల్ కార్యాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలంటే ప్రజాప్రతినిధుల సంతకం తప్పనిసరి కావడంతో వారి సంతకాలకే పరిమితం అవుతున్నారు. తాజాగా వనపర్తి జిల్లా కొత్తకోట మండలం మున్సిపాలిటీలో వార్డ్ ఆఫీసర్ జయరామ్ పైన మున్సిపల్ చైర్మన్ భర్త చేసిన దాడిని ఖండిస్తూ శనివారం నిరసన చేపట్టారు. పదవి భార్యది పెత్తనం భర్త చలాయిస్తున్నారు. దీంతో అధికారులు కూడా కొద్దిగా తలనొప్పిగా మారింది. శుక్రవారం వనపర్తి జిల్లా కొత్తకొట మునిసిపల్ కార్యాలయం నందు మేనేజర్ సమక్షంలో కొత్తకొట మునిసిపల్ చైర్ పర్సన్ భర్త అయినా పొగాకు విశ్వేశ్వర్ అకారణంగా వార్డ్ ఆఫీసర్ అయిన మామిండ్ల జయరాములు ను వివాదంలో ఉన్న ఫైల్ మీద సంతకం పెట్టమని ఒత్తిడి చేయడంతో జయ రాములు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఫైలును నేను సంతకం చేయను అని చెప్పడంతో నేను చెప్పింది చేయవా అని కోపోద్రికంతో చైర్ పర్సన్ భర్త అయినా పొగాకు విశ్వేశ్వర్ జయరాములు ని మేనేజర్ సమక్షంలో కొట్టడం జరిగింది.
ఈ సంఘటనను ఖండిస్తూ శినివారంజిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సంఘటనకు కారణమైన చైర్పర్సన్ భర్తపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆన్ డ్యూటీ లో ఉన్న ఉద్యోగస్తులకు రక్షణ ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. భార్యల స్థానంలో భర్తలు పెత్తనం చెలాయించడం సమజసం కాదని అన్నారు.

## మినీ మేడారం..

**(మొదటిపేజీ తరువాయి)**

ప్రారంభిస్తారు.13, 14, 15 తేదీలలో మొత్తం నాలుగు రోజుల పాటు మినీ జాతర నిర్వహించనున్నారు.ఐతే 2023 మినీజాతరకు దాదాపు 15 లక్షల మందికి పైగా భక్తులు వచ్చారు. మాహా జాతర సమయంలో మొక్కులు తీర్చుకోవడం వీలు పడని భక్తులు మినీ జాతర సమయంలో సమ్మక్క సారక్క దేవతలకు మొక్కులు తీర్చుకున్నారు. ఈ సారి నాలుగు రోజుల వ్యవధిలో 25 లక్షల మంది వరకు హాజరవుతారని అంచనాలు వేస్తున్న పూజారులు అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖకు లేఖ ద్వారా తెలిపారు.

## ఒడుదుడుకుల్లో..

దిగుబడి వచ్చింది. పదేళ్లల్లో 2019–20లో అత్యధికంగా ఎకరాకు 7.78 క్వింటాళ్ల దిగుబడి లభించింది. ఉత్పత్తి పరంగా చూస్తే 2019–20లో అత్యధికంగా 24.97 లక్షల బేళ్ల పత్తి (లింట్) ఉత్పత్తి జరిగింది. అత్యల్పంగా గతేడాది (2023–24)లో 7.23 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి వచ్చింది. ప్రస్తుత సీజన్‌లో 11.32 లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతుందని, 9.41 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి లభిస్తుందని ప్రభుత్వం ఆగస్టులో మొదటి ముందస్తు అంచనా వేసింది. కానీ సాగు 3.99 లక్షల ఎకరాలకు తగ్గింది. ఎకరాకు దిగుబడి 4.23 క్వింటాళ్ల దిగుబడి (కాయలు) వస్తుందని తొలి అంచనాలో పేర్కొన్నారు. వర్షాభావం, డ్రైస్పెల్స్, వర్షాలు, వరదల వలన వేసిన పంట చాలాచోట్ల దెబ్బతింది. ఒక వైపు సాగు తగ్గడం మరో వైపు ప్రకృతి విపత్తులతో పంట దెబ్బతినడం చూస్తుంటే సర్కారీ మొదటి అంచనాల కంటే కూడా దిగుబడి, ఉత్పత్తి తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి.